విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - చిత్తూరు : పెనుమూరు జాతీయ రహదారిలో వున్న వాగ్దేవి సవితా సేవాశ్రమంలో గురువారం సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. పాంచరాత్రాగమన పద్ధతిలో భద్రాచల దేవస్థానరీతిలో స్వామివారి కళ్యాణం జరిగింది. అభిజిత్ లగ్నములో జరిగిన సీతారాముల కళ్యాణమునకు పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆశ్రమం అధినేత స్వామిని పూజానంద ఆధ్వర్యంలో సాగిన కళ్యాణానికి ఆశ్రమ ప్రధాన కార్యదర్శి హరగో పాల్ పౌరోహితులుగా వ్యవరించారు..ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పులికల్లు మునిరాజ స్వామి, నాగరాజ, రామకృష్ణమనాయుడు, పొన్నుస్వామి నాయుడు, మేస్త్రి గణేష్, దేవారెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఆటో గిరి మరియు పరిసర గ్రామప్రజలు, గాయత్రినగర్ మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉగాది పర్వదినాన ప్రారంభమైన సీతారామ వసంత నవరాత్రోత్సవాలు, ఏప్రిల్ రెండవ తేదీన పూర్ణాహుతితో ముగియనున్నవని, వారు తెలిపారు.

చిత్తూరులో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు: శ్రీరామనవమి వేడుకలను గురువారం చిత్తూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని రామాలయ ఆలయాలను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి రామాలయ ఆలయా లన్నీ భక్తులతో పోటెత్తాయి. గిరింపేట కోదండ రామస్వామి ఆలయంలో వైభవంగా స్వామి వారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. రామాలయంలో ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేక నిర్వహించి స్వామివారి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.చిత్తూరు టావ్ లైన్, పి.జి.ఆర్. పోలీసు క్వార్టర్ ల యందు వున్న శ్రీ సీతా రామ దేవాలయాలలో శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకొని చిత్తూరు ఏ.ఆర్ పోలీసులు ఘనంగా ఏర్పాటులు చేసి శ్రీ సీతా రామ కళ్యాణమహోత్సవంను పోలీసు కుటుంబాలు మరియు భక్తజనుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎస్.పి. వై.రిశాంత్ రెడ్డి, దంపతులు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.జగదీష్, దంపతులు శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అడిషనల్ ఎస్.పి. ఏ.ఆర్ జి.నాగేశ్వర రావు దంపతులు కూడా స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్ని భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సీతారామ కళ్యాణమహోత్సవంకు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణ జిల్లా అటవీ శాఖ అధికారి చైతన్య కుమార్ రెడ్డి దంపతులు ట్రైని కలెక్టర్ మేఘస్వరూప్ అతిధులుగా హాజర య్యారు. స్వామి వారి ఆలయంలో వేద మంత్రాలతో విశేష పూజలు నిర్వహించారు . జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ దంపతుల చేతుల మీదుగా సుమారు 700 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు ఉన్నతాధికారులు పోలీస్ కుటుంబ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన సైనికులు నిరసన

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలో గురువారం గాంధ్లమెట్ట కుడలి వద్ద జనసేన సైనికులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జనసేన ఇన్చార్జ్ పొన్న యుగంధర్ మాట్లా డుతూ కార్వేటి నగరం నుండి పచ్చికాపలం, వెదురుకుప్పం, మోరవ కొత్తపల్లి, మిట్ట వరకు రోడ్డు విస్తరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా సింగల్ రోడ్డు ను డబుల్ రోడ్డుగా ఏర్పాటు చేయాలన్నారు. అందుకోసం పాదయాత్ర అనుమతి ఇవ్వకపోవడం పై తీవ్రంగా ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలకు ప్రయాణికులకు అండగా నిలబడతాం అన్ని భరోసా ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో జనసేన సైనికులు రాఘవ,శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవ ద్వారా వ్యక్తిత్వ వికాసం

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్,ఎస్,ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సుద్దగుంట గ్రామంలో మార్చి 24 నుంచి మార్చి 30 వరకు జరిగిన ఎన్,ఎస్,ఎస్ యూనిట్ ప్రత్యేక శిబిరం ఏడవ రోజు ముగింపు కార్యక్రమం సుద్దగుంట లోని సిద్ధ సదా శివ స్వామి గుడిలో జరిగింది. ఈ ముగింపు వేడుకలకు ప్రముఖ హోమియోపతి వైద్యుడు, దాతృత్వవేత్త, కేఆర్ ఇండస్ట్రీస్ యజమాని డాక్టర్ కె.కమలాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సదా సేవాభావం కలిగి ఉండాలన్నారు. డా.కె.కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంప్ ద్వారా సమయ పాలన కార్య నిర్వహణ పద్ధతులు, సేవ ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, జీవిత నైపుణ్యాలను నేర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి సుద్దగుంటలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం గురించి సంక్షిప్త నివేదికను సమర్పించారు,సుద్దగుంటలోని సిద్ధ సదా శివాలయం అధ్యక్షులు కె. మోహనరాజు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల సేవలు శివాలయములో ఉత్సవాలు మొదలగు సందర్భాలలో అవసరమని తెలియ జేశారు.ప్రత్యేక ఆహ్వానితులు గా డాక్టర్.వి.వెంకటేసులు, డాక్టర్ ఎసిహెచ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధనంజయ రెడ్డి,పలువురు పాల్గొన్నరు.

కాణిపాకంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి అనుబంధ దేవాలయమైన శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయము నందు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత స్వామి వారికి ఉదయం వైభవంగా అభిషేకము మరియు స్నపన తిరుమంజనం సేవ నిర్వహించడం జరిగింది.తరువాత సీతారాముల వారికి స్థానిక శాసనసభ్యులు ఎం.ఎస్‌బాబు , మరియు దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి , స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. 11:00 గంటల పైగా 12:30 గంటల లోగా అభిజిత్ లగ్నమందు శ్రీ సీత రాముల స్వామి వారికి దివ్య కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కళ్యాణ మహోత్సవం నందు భక్తులు, పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, సూపర్డెంట్ కోదండపాణి, సీ.ఐ శ్రీనివాసులు రెడ్డి, మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, చిగరపల్లిగణేష్‌రెడ్డి,రవిప్రసాద్ , లతా రాజ్ కుమార్ ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీవా నదిని పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరులోని నీవా నది పరిసర ప్రాంతాలను గురువారం జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పరిశీలించారు. వరదలు వచ్చినప్పుడు నీవానది చుట్టూ ఉన్న నివాసాలు జలమయంగా మారుతున్న నేపథ్యంలో. నీవానది చుట్టూ 11 కిలోమీటర్లు రక్షణ గోడలు, కల్వర్టు, చెక్ డ్యాం, బ్రిడ్జిల నిర్మాణానికి రూ.120 కోట్లు కేటాయించాలని గతంలో సీఎంకు చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు విన్నవించారు. ఈ నేపథ్యంలో చిత్తూరుకొచ్చిన మంత్రికి ఈ విషయాన్ని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో మంత్రి ఎమ్మెల్యేతో కలిసి నీవా నది పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు . తదుపరి నిధులు కేటాయింపుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలను సాధ్యమైనంత త్వరలో అమలు చేసేందుకు కృషిచేస్తామని మంత్రి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్క విద్యార్థి సేవాబావాన్ని అలవరుచుకోవాలి

విశాలాంధ్ర - కుప్పం : డా. వై.సి.జేమ్స్ యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆద్వర్యంలో గుడుపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వారి ఆద్వర్యం లో 24.03.2023 నుండి 30.03.2023 వరకు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. వై.సి.జేమ్స్ యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వారి ఆద్వర్యం లో నిర్వహించిన వాటిలో మొదటి రోజున డా.ఎం.జనన్నాధరావు క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం ను ప్రారంబించారు. చెట్ల పెంపకం పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లతో కలిసి సుమారు 75 మొక్కలను కళాశాల ప్రిన్సిపాల్, ఎచ్.ఓ.డి. లు, ఆద్యాపకులు, స్టానిక సర్పంచ్ గోవింధన్ లు నాటారు.రెండవరోజు డా.మంజునాథ్ ఆద్వర్యంలోఆరోగ్య శిబిరం ను ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఉచిత వైద్యం ను అంధించారు. 3వ రోజున జంతు ఆరోగ్య శిబిరాన్ని రామకుప్పం చీఫ్ వెటర్నరీ డాక్టర్ వెంకటేశ్వర్లు ,బృందంతో కలిసి నిర్వహించారు. మల్లేపల్లి గ్రామ పశు రైతుల ఆవులు, గొర్రెలకు వైద్యం ను అంధించారు. 4వ రోజున మహిళలు మరియు శిశు అభివృద్ధి, జీవనశైలిని మెరుగువరచడానికి అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. 5వ రోజున ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటరమణన్ సమక్షంలో రిపేర్లు మరియు అప్రోచ్ రోడ్ ఏర్పాటు కార్యక్రమం ను నిర్వహించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు లీడర్‌షిప్ క్వాలిటీస్ అనే అంశం పై మురళీ కృష్ణ 6వ రోజున ఉపన్యాస కార్యక్రమం ను నిర్వహించారు. 7వ రోజున మన పర్యావరణ వ్యవస్థను రక్షించడానికి "పర్యావరణ పరిరక్షణ" అంశం పై డా.జి.ఎన్.రమేష్ ప్రత్యేక ఉపన్యాసం ద్వారా ఎన్.ఎస్.ఎస్ యూనిట్ విద్యార్థులను , గ్రామస్తులను చైతన్య పరిచారు. ఎన్.ఎస్.ఎస్ యూనిట్ లోని ప్రతి ఒక్క విద్యార్థి సేవాబావాన్ని అలవరుచుకోవాలి అని ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటరమణన్ అన్నారు. ఈ కార్యక్రమం లో డా. వై.సి.జేమ్స్ యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, ఎచ్.ఓ.డి. లు, ఆద్యాపకులు, ఎన్. ఎస్.ఎస్ యూనిట్ సబ్యులు పాల్గొన్నారు.

రామాలయంలో అభిషేక పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల -కల్లూరు: పులిచెర్ల మండలం వంకమద్దివారిపల్లె రామాలయంలో గురువారం శ్రీరామనవమి సందర్భంగా అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం రాములవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు ,పూజలు చేశారు. ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని ఇటుక నెల్లూరు గ్రామంలో వెలిసిన సీతారాముల ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఇటుక నెల్లూరు గ్రామ వాసి బోయకొండ మాజీ చైర్మన్ ఎస్ కె వెంకట రమణారెడ్డి ఎస్.కె రతీదేవి దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నులు విందుగా గురువారం రోజున నిర్వహించడం జరిగింది. ఉదయాన్నే ఆలయంలో ప్రధానార్చకులు ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించి అనంతరం సీతారాములకు కళ్యాణం నిర్వహించడం జరిగింది చుట్టుపక్కల గ్రామస్తులందరూ అనేక మంది తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఎస్కే వెంకటరమణారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్నదానం నిర్వహించడం జరిగింది.

విద్యుత్ ట్రూఆఫ్‌ఛార్జీల లను ఉపసంహరించుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

విశాలాంధ్ర - చిత్తూరు : విద్యుత్ ఛార్జీలను పెంచలేదని ఒకవైపున నోటిఫికేషన్ జారీ చేస్తూ, మరోవైపు సర్దుబాటుచార్జీల పేరుతో దొడ్డిదారిన భారాలు వేయడం మోసపూరితమని వెంటనే దీన్ని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఏప్రిల్ నుండి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతినెల విద్యుత్ యూనిట్‌కు 40 పైసల చొప్పున అదనంగా సర్దుబాటు చార్జీలు (ట్రూఅప్) వసూలు చేయటాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ప్రతి నెల వసూలు చేయడమే కాకుండా మళ్లీ సంవత్సరాంతంలో అవసరమైతే అదనంగా సర్దుబాటు భారం మోపే ప్రమాదం కూడా ఉంది.గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం 1400 కోట్ల రూపాయలు విద్యుత్ ఛార్జీలకు పెంచి భారం మోపింది. 2014-19 మధ్య వినియోగించుకున్న విద్యుత్‌కు ఇప్పుడు 36 నెలల పాటు యూనిట్‌కు 25 పైసలు చొప్పున వసూలు చేస్తున్నారు. దీని వలన 2900 కోట్ల రూపాయల భారం పడింది. 2020- 21లో వినియోగించుకున్న విద్యుత్‌పై యూనిట్‌కు 65 పైసలు వరకు 2023 ఏప్రిల్ నుండి అదనంగా వసూళ్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పేరుతో 3083 కోట్ల రూపాయల భారం వినియోగదారులపై పడనున్నది. మళ్లీ స్మార్ట్ మీటర్లు పెట్టి ఆ వ్యయాన్ని నెలవారీగా ప్రజలపై వేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పలురూపాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భారాలు మోపుతున్నది. బడా కార్పొరేట్ కంపెనీల నుండి విద్యుత్ అధిక రేట్లకు కొనుగోలు చేస్తూ ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నారు. అదాని తదితర కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే రీతిలో బొగ్గు అధిక రేట్లకు కొనుగోలు చేసి సర్దుబాటు చార్జీల పేరుతో దండుకుంటున్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, తగ్గిస్తామని మాట చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మాట తప్పి ఈ రీతిలో భారాలు మోపటం అన్యాయం. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతినెల విద్యుత్ సర్దుబాటు చార్జీలు విధించి భారాలు వేసే ఆదేశాలను ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. విద్యుత్ భారాలను ప్రతిఘటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఘనంగా శ్రీరామనవమి పండుగ

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని ఎంబిటి రోడ్డు సరస్వతి కేఫ్ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం వద్ద పూజలు నిర్వహించి అనంతరం విగ్రహం వద్ద శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని సరస్వతి కేఫ్, హోటల్ యజమాని విఎం రూపేష్ రాయల్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు పానకం పెసరపప్పు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ గంగమ్మ గుడి చైర్మన్ రూపేష్ రాయల్, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ అమ్ములు, కోటి, పుష్పాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన శ్రీరామనవమి ఉత్సవాలు

- ఉదయం హనుమంతవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం

విశాలాంధ్ర - కార్వేటినగరం: శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ఆవరణంలో వెలసి ఉన్న శ్రీసీత రామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా ముగిసాయి. అర్చకులు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చన, తోమాల, పంచాగశ్రవణం నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం మూల విరాట ఏకాంత తిరుమంజనం నిర్వహించి శ్రీసీతా రాముల వారితో పాటు లక్ష్మణుడి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తాగ్రేశుడైన హనుమంత వాహనంపై ప్రతిష్టించి చెక్కభజనలు, మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల్లో ఊరేగించారు. గ్రామ వీథోత్సవంలో అనంతరం మధ్యాహ్నం 11.30 నుంచి 12.30 గంటల వరకు స్వామివారికి శ్రీరామ నవమి ఆస్తానం. నిర్వహించారు. -నేత్రపర్వంగా శ్రీసీతా రాముల కళ్యాణోత్సవం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో వెలసి ఉన్న శ్రీసీతారాముల వారికి శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సీతారాముల కళ్యాణాన్ని వేద పండితులు వేద మంత్రాల నడుమ సీతమ్మ శిరస్సుపై ముత్యాల తలంబ్రాలు పోసి నేత్రపర్వంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. -సర్వభూపాల వాహనంపై విహరించిన శ్రీసీతారాముల వారు. శ్రీరామనవమి వారు శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని వేద పండితులు సీతారాముల సమేత లక్ష్మణ ఉత్సవ మూర్తులను ఆలంకార మండపానికి వేంచేసి పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి సర్వభూపాల వాహనంపై ప్రతిష్టించి రాత్రి 7 నుంచి 9గంటల వరకు మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మోహన్, సూపరింటెండెంట్ రమేష్బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్, వేద పండితులు నారాయణ దాసరి, గోపాలాచారి, సిబ్బంది క్రిష్ణయ్య, సుజాతమ్మ,మదన్ గోపాల్ పలువురు పాల్గొన్నారు.

జీడి నెల్లూరులో పోలీస్ స్టేషన్ ముందు ధర్నా

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జీడీ నెల్లూరు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు.స్థానికుల కథనం మేరకు గురువారం సాయంత్రం పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో వాహన చోదకునికి పోలీసులకు మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకుంది. ఈక్రమంలో ద్విచక్ర వాహనదారుని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు.దీంతో స్థానికులు అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని రోడ్డుపై నిరసనకు దిగారు.పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.జనం ప్రధాన రహదారిపై నిలవడంతో ట్రాఫిక్ స్తంభించింది.దీంతో అదనపు బలగాలు మోహరించినట్లు చెప్పారు. ఈ విషయమై పోలీసు ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపట్టనున్నట్లు తెలిసింది.

టిడిపి నాయకునికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గత 55 రోజులుగా అన్నా క్యాంటీన్ వద్ద పేద ప్రజలకు ఉచితగా అన్నదానంచేయడం జరిగింది.గురువారం శ్రీరామనవమి సందర్భంగా గబ్బిళ్ళకోటూరు గ్రామానికి చెందిన కె.వి.కృష్ణయ్య కు టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, కుట్టి, మురళీకృష్ణ,గిరి,మదన్, సుబ్బ నాగయ్య, శ్రీధర్,విజయ్,పర్వీన్,లోకేష్, పగడాల ప్రవీణ్, తదితరులు ఆయనకు పూల మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంటే నాగరాజుకి నివాళులు

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు పట్టణంలోని బోయవీధి నందు కాపురం ఉంటున్న భారతీయ జనతా పార్టీ సీనియర్ లీడర్ గంటేనాగరాజు మృతదేహానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు రామన్న జిల్లా పార్టీ అధ్యక్షులు రామచంద్రుడు, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు తులసీనాథ్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ నక్క రామచంద్రయ్య ,మాజీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీ రాములు రెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ జి ఆర్ ప్రభాకర్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ శవరణకుమార్, పలమనేరు పట్టణ అధ్యక్షులు తాతయ్య, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు మనోహర్ గుప్తా, మాజీ పట్టణ అధ్యక్షులు నాగరాజు,సీనియర్ నాయకులు మీసాల బసవలింగప్ప, నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీకి నిస్వార్ధమైన సేవలు అందించి సమయము సహాయ సహకారాలు అందించి గొప్ప నాయకుని కోల్పోయినందువలన పార్టీకి తీరని లోటు వీరందరు గాంటే నాగరాజు గారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ మన ధైర్యం కలగాలని కోరారు.

డిసిసిబి ఉద్యోగ నియామకాలపై సిబిసిఐడిచే విచారణ జరిపించాలి

- తెలుగుదేశం నేతలు డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకిలో ఉద్యోగ నియామకాలపై సి బి సి ఐ డి ద్వారా విచారణ జరిపించాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు . గురువారం చిత్తూరులో విలేకరుల సమావేశంలో పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ ఇటీవల చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పరిధిలో దాదాపు కొత్తగా 55 పోస్టులభర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసి ఇంటర్వ్యూలు కూడా నిర్వహించడం జరిగింది. ఈ పోస్టుల్లో దాదాపు 80 శాతం ఉద్యోగాలను అమ్ముకున్నారన్న ఆరోపణలు వచ్చాయని తెలిపారు . బ్యాంకులో కొంతమంది అనధికార వ్యక్తిలు,రాజకీయ నాయకులు, మరికొందరు డైరెక్టర్లు కలిసి ఈ యొక్క ఉద్యోగ భర్తీ లో లక్షలాది రూపాయలు చేతులు మారాయని దాదాపు 40 స్టాఫ్ అసిస్టెంట్ పోస్టులు, 15 అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగి, డబ్బులు చేతులు మారిందని ఆరోపణలు రావడం జరిగిందని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు సప్తగిరి ప్రసాద్ ,మోహన్ రాజ్ , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి జైపాల్ పాల్గొన్నారు.

గణనాధుని సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు అంబటి రాంబాబు కుటుంబ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజాత కుటుంబ సభ్యులు, చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు, పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు గురువారం కాణిపాకం విచ్చేశారు. వీరిని ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులు చే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విద్యా సాగర్ రెడ్డి, తహసిల్దార్ సుశీల, పర్యవేక్షకులు కోదండపాణి,టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, బాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

కమనీయం... సీతారాముల కల్యాణం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా నెహ్రూవీధిలో వెలసిన శ్రీ పట్టాభిరామ మందిరంలో గురువారం సీతారాములు కల్యాణం కమనీయంగా జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా ప్రతి యేటా ఈ ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ పట్టాభి రామమందిరంలో వెలసిన స్వామి, అమ్మవార్లకు శ్రీకాళహస్తీశ్వర ఆలయం తరవున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ వస్త్రాలతో స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరణలు చేపి పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు మంత్రోచ్ఛరణలు చేస్తుండగా ఉదయం 11.30 నుంచి 12గంటల మధ్య అభిజిత్ లగ్నంలో శుభ ముహూర్తాన ఈ కల్యాణం జరిపారు. అనంతరం విశేష పూజలు చేసి నైవేద్యం, మంత్రపుష్పం, దీపారాధన, హారతులు సమర్పించారు. ఈవేడుకలను తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులకు స్వామివారి తలంబ్రాలు, పసుపు దారం అందజేశారు. ఈ వేడుకల్లో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ఈవో కేవీ సాగర్ బాబు దంపతులు, వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మి, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతామణి పాండు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినపట్నంలో సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల పరిధిలోని తమ్మినపట్నం శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో గురువారం శ్రీ రామనవమి సందర్భంగా చైర్మన్ ప్రుధ్వీరెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మాజీ గూడూరు ఏయంసి యరటపల్లి జానకి రామిరెడ్డి, క్రిష్ణపట్నం పోర్టు సిఇవో జేజేరావు , పోర్టు అధికారులు, గ్రామ సర్పంచి, ప్రజలు విచ్చేసి కళ్యాణ మహోత్సవం తిలకించారు. అనంతరం భారీ అన్నదానం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన రెడ్డి ఏర్పాట్లు తమ సిబ్బంది తో కలిసి పర్యవేక్షించారు.

టిటిడి ప్రాణదాన పథకం ఎంపిక కమిటి ద్వారా సిమ్స్‌లో ఉచిత శస్త్ర చికిత్సల కోసం 154మంది ఎంపిక

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రిలో 30.03.2023 వ తేది గురువారం స్విమ్స్ డైరెక్టర్ మరియు వైస్‌చాన్సలర్ డా. జి.వెంగమ్మ ఆధ్వర్యంలో ప్రాణదాన కమిటీ సమావేశం నిర్వహించి, 154 మంది పేద రోగులను ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపిక చేయడం జరిగింది.ప్రాణదాన కమిటీ సభ్యులు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. జి.వెంగమ్మ డా.రామ్ మెడికల్ సూపరింటెండెంట్, స్విమ్స్, రవి ప్రసాద్ అడిషినల్ ఎఫ్ఎ సిఏఓ, టిటిడి, డా. మురళీధర్ రావు, సిఎంఓ, టిటిడి, డా. వినోద్‌బాన్ ప్రొ విభాగాధిపతి సి.టి, డా. వెంకట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ న్యూరో సర్జరీ, డా. వెంకటరామి రెడ్డి, విభాగాధిపతి, సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ, డా. బి.వి.సుబ్రమణియన్ ప్రొఫెసర్ విభాగాధిపతి రేడియేషన్ ఆంకాలజీ, డా. అమర్‌నాథ్ అసోసియేట్ ప్రొఫెసర్ విభాగాధిపతి, ఆఇ.ఎన్.టి విభాగంపాల్గొని పేషంట్ల యొక్క ఆరోగ్య స్థితిగతులను, జయ్యం కార్డు కలిగి దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలనువారి అర్హతలను బట్టి తిరుమల తిరుపతి దేవస్థానం వారి ప్రాణదాన పథకం క్రింద ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడానికి వివిధ విభాగాల క్రింద ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ప్రాణదాన కమిటీ సభ్యులు పాల్గొని నెఫ్రాలజీ - 12, రేడియేషన్ ఆంకాలజీ - 13, న్యూరోసర్జరీ - 34,గ్యా స్ట్రోఎంట్రాలజీ - 12, న్యూరాలజీ - 26, మెడిసిన్ -25, సర్జికల్ ఆంకా లజీ - 14 , కార్డియాలజీ - 02,కార్డియో థొరాసిక్ - 10టీ మెడికల్ ఆంకాలజీ - 05 యూరాలజీ - 01, మొత్తం 154 మంది పేదరోగు లనుప్రాణదాన పథకం క్రింద ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపిక చేయడం జరిగింది.పేద రోగులకు ప్రాణదానం కింద ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడానికి ఆర్థిక సహాయం చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం వారికి ఈ సందర్భంగా పేషంట్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి చేయూతనిచ్చే టి.టి.డి. ప్రాణదాన పథకానికి దాతలు, సంస్థలు సహృదయంతో ముందుకు వచ్చి విరివిగా విరాళాలు అందించి, మరెంతో మంది పేదలకు ప్రాణదానం చేయవలసిందిగా స్విమ్స్ డైరెక్టర్ కోరుచున్నారు.

10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి యువత ఆధ్వర్యంలో గురువారం తొట్టంబేడు మండలం సాంబయ్య పాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యా ర్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యా ర్థులకు ప్యాడ్, పెన్, పెన్సిల్, ఎరైజరు వంటి పరీక్షా సామాగ్రి అందిం చారు. విద్యా ర్థులు పరీక్షలు బాగా రాసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలవగుంట భరత్ రెడ్డి యువత సభ్యులు బాలాజీ రెడ్డి, ముని రెడ్డి, వంశీ, రాఘవరెడ్డి, జగదీష్ రెడ్డి, పార్ధ రెడ్డి, నిరీష్ రెడ్డి, లితీష్, సాయి, వినయ్, హేమంత్, రమేష్, శ్రీను, సుబ్బయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగ శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని పలమాల గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామాలయం లో అభయ ఆంజనేయ మందిరంలో గురువారం ఘనంగా శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి, శ్రీరామనవమి వేడుకలు తొమ్మిది రోజులు పాటు ఉభయాలును గ్రామస్తులు వంతులు వారి జరుపుకుంటారు, శ్రీరామ నవమి పర్వదినాన గ్రామ సర్పంచి జొన్నలు వెంకట రమణమ్మ, భర్త గోపాల్ రెడ్డి వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి,లు మొదటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు, 5తేది శ్రీరామునికి పట్టాభిషేకం చేసి వైభవంగా కళ్యాణోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు, ప్రతిరోజు భక్తాగ్రేసులకు భజన కార్యక్రమం దైవ ప్రసాదాలను అందజేస్తారు. శ్రీరామ పూజలు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గారూ...! చిందేపల్లె విషయంలో మౌనం ఎందుకో...?

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : ఏర్పేడు మండలం చిందేపల్లె వాసుల రహదారి సమస్య విషయంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి మౌనం పాటించడం వెనుక ఆంతర్యం ఏమిటో అంతు చిక్కడం లేదు. ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ (ఈసీఎల్) పరిశ్రమ వారు రహదారి మూసి వేయడంతో ఈ నెల 18వ తేదీ చిందేపల్లె వాసులు వందలాది మంది నిత్యం వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కానీ... వైసీపీ నాయకులు కానీ ఈ సమస్యపై నోరు మెదపడం లేదు. తరతరాలుగా తమ గ్రామానికి ఉన్న రహదారిని యథావిధిగా కొనసాగించాలని శాంతియుతంగా చిందేపల్లె శివాలయం ప్రాంగణంలో ఆమరణ దీక్ష చేస్తున్న గ్రామస్థులు, జనసేన నేతలపై బుధవారం పోలీసులు విచక్షణా రహితంగా లాఠీ ఛార్జి చేసి... దీక్ష భగ్నం చేశారు. ఇంత జరిగినా కూడా బియ్యపు మధుసూదనరెడ్డి మౌనం వీడక పోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. గతంలో ఈసీఎల్ లో కొంతమంది కార్మికులను విధుల నుంచి తొలగించారనే కారణంతో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి స్వయంగా పరిశ్రమ వద్దకు వెళ్లి ధర్నా చేశారు. ఈ ధర్నాలో పెద్ద ఎత్తున వైసీపీ నేతలు కూడా పాల్గొన్నారు. ఈసీఎల్ లో ఏ చిన్న సమస్య జరిగినా అప్పట్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి, ఆయన అనుచరులు తీవ్రంగా స్పందించే వారు. కొవిడ్ వేళ కార్మికుల వద్ద పని చేయిస్తున్నారంటూ అప్పట్లో పెద్ద ఉద్యమమే చేయించారు. ఈసీఎల్ యాజమాన్య వైఖరి నిరసిస్తూ కార్మికులకు అండగా నిలబడ్డారు. అయితే ఇటీవల కాలంలో ఈసీఎల్ వారు ఏం చేసినా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి పట్టించుకోవడం లేదు. ఇదే అదనుగా పరిశ్రమ నిర్వాహకులు రెచ్చి పోతున్నారు. ఇందులో భాగంగానే ఏర్పేడు మండలం చిందేపల్లెకు వెళ్లే రహదారిని ఈసీఎల్ పరిశ్రమ వారు ఈ నెల 18న మూసేశారు. తమకు అధికారిక ఉత్తర్వులు ఉన్నాయని వార అంటున్నారు. రోడ్లు, భవనాల శాఖ పరిధిలో ఉన్న రహదారిని మూసి వేయడానికి అధికారులు ఎలా అనుమతిస్తారని... తమ గ్రామానికి వెళ్లే రహదారిని యథావిధిగా కొనసాగించాలని చిందేపల్లె వాసులు నిత్యం ఆందోళన చేస్తున్నారు. పోలీసులు అరెస్టు చేసి కేసులు పెడుతున్నప్పటికీ గ్రామస్థులు వెనుకంజ వేయడం లేదు. చిందేపల్లె వాసులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి జనసేన. తెలుగు దేశం, సీపీఎం పార్టీలతో పాటు మానవ హక్కుల వేదిక వారు కూడా మద్దతు ప్రకటించారు. అయితే అధికారంలో ఉన్న వైసీపీ మాత్రం వీరి సమస్యను పట్టించుకోవడం లేదు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా... పరిష్కారానికి ముందు ఉంటానని చెప్పే చిందేపల్లె వాసుల విషయంలో పట్టించుకోక పోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఎమ్మెల్యే బియ్యపు మధు జోక్యం చేసుకుంటే తమకు న్యాయం జరుగుతుందని చిందేపల్లె వాసులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇకనైనా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి స్పందిస్తారేమో వేచి చూద్దాం.

.... తుమ్మలగుంటలో వేడుకగా నవమి వేడుకలు ....

స్వామి, అమ్మవార్లను దర్శించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు - కల్యాణ మహోత్సవంకు తరలి వచ్చిన భక్తులు

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ రామనవమి వేడుకలు గురువారం తిరుపతి రూరల్ మండల పరిధిలోని తుమ్మలగుంటలో కనులపండువగా సాగాయి. శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో సందడిగా మారింది. బాజాభజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. జగదభిరాముని కల్యాణాన్ని భక్తులు కనులారా వీక్షించి తరించారు. ముందుగా ఆలయంలోని స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను కల్యాణ మండపంకు తీసుకుని వచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీటలపై ప్రతిష్టింప జేశారు. ముందుగా విశ్వక్సేనారాధన, గణపతి పూజలతో కల్యాణం దిగ్విజయంగా కొనసాగింప జేయాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు రక్షాబంధనాలను సీతా అమ్మవారి, రాముల వారి ముంజేతికి అలంకరింపజేశారు. సుముహూర్తం ప్రారంభం కాగానే అర్చకులు అమ్మవారి, స్వామి వారి తలలపై జీలకర్ర బెల్లంతో అలంకరించారు. అనంతరం మంగళసూత్రాన్ని భక్తులకు దర్శింపజేసి రాములవారి చేతులకు తాకించి సీతాదేవి మెడలో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు జయ జయధ్వానాలు పలుకగా తలంబ్రాలను సీతారాముల తలలపై ఉంచి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని ముగింపజేశారు. అంతకు ముందు తుమ్మల గుంట గ్రామానికి చెందిన నల్లందుల సుధాకర్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు హాజరై వివాహ మహోత్సవాన్ని తిలకించారు. ప్రతి ఏటా కల్యాణ వెంకన్న ఆలయం వద్ద జరిగే శ్రీ సీతారాముల కల్యాణంను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

రాజ్యాధికారం చేజిక్కించుకోవడమే కార్మిక వర్గానికి విముక్తి : కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : కార్మిక వర్గం రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడం ద్వారానే ప్రజలకు విముక్తి లభిస్తుందని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కె కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి నియోజకవర్గ ముఖ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు మారుతున్నా కార్మికుల బ్రతుకులు మాత్రం మారడం లేదన్నారు. కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల కొమ్ముకాస్తూ కార్మికుల నడ్డివిరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి అదానీ, అంబానీలు మాత్రమే దేశపౌరులుగా కన్పిస్తున్నారు తప్ప వేరే ఎవరూ కనిపించడం లేదన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న పెట్రోలియం ధరల మూలంగా రవాణా రంగం కుదేలైపోతున్నదన్నారు. మోదీ దేశ సంపదను లూటీ చేసి అదానీకి అప్పగించడమే పాలనగా భ్రమపడుతున్నాడని అన్నారు. కార్మిక చట్టాలను లేబర్ కోడ్లుగా కుదించడం ద్వారా మోదీ తనకున్న కార్మికవర్గ వ్యతిరేకతను చాటుకున్నాడని ప్రధాని నిరంకుశ వైఖరిని దుయ్యబట్టారు. కార్మిక వర్గం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరికి కార్మికలోకం తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, ఎఐటియుసి నియోజకవర్ గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షకార్యదర్శులు రమణయ్య,నాగేంద్రబాబు నియోజకవర్గ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో చదివితే ఉన్నత స్థానం

విశాలాంధ్ర-కోట: ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివితే ఉన్నత స్థానం సాధించగలరని ఎస్సై పుల్లారావు పేర్కొన్నారు. కోటలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థినీలకు కోట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ సభ్యులు మీజూరు చంద్రప్రకాష్ వారి మిత్రబృందం దాతృత్వంతో పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ఎస్ఐ పుల్లారా వు,కోటమ్మతల్లి దేవస్థానం ధర్మకర్త నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పదవ తరగతి నుండే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తద్వారా పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఉన్నత స్థానం పొందగలరని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి అక్షయసే వాసమితి అధ్యక్షులు అల్లం రమణ య్య,యూత్ సభ్యులు కర్లపూడి కిషోర్ నీలి గోపి కే.రమేష్,శివశంకర్ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని దామలచెరువు రాములవారి ఆలయంలో గురువారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొని, సీతారాముల కళ్యాణం తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రఘునాథ నాయుడు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి వేడుకలలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండో పట్టణం ఉన్న వైసీపీ పార్టీ నాయకులు కోడూరు మీరారెడ్డి నివాసం సమీపంలో ఉన్న సాయిబాబా దేవస్థానంలో గురువారం శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని పెద్దలు నిర్వహించిన సీతారాముల కళ్యాణం వేడుకలలో గూడూరు శాసనస భ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు పాల్గొన్నారు. దేవస్థానంలోని సాయిబాబాను దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ నవమి వేడుకలను చాలా చక్కగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని ప్రాంత ప్రజల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో హోంగార్డుల ఆర్ఐ శ్రీనివాసులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వ రస్వామిని గురువారం హోం గార్డుల ఆర్ ఐ శ్రీనివాసులు దర్శిం చుకున్నారు. మొదట ఆయన హోం గార్డుల పెరేడ్ లో పాల్గొ న్నారు. ఆ తరువాత ఆలయంలో పని చేసే హో ంగార్డులు ఈయనకు దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హోం గార్డులు మురగ, యోగానంద, సీఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ. 2,800 కోట్లు కూలీల ఖాతాల్లోకి జమ చేయాలి : బికెఎంయు

విశాలాంధ్ర - రేణిగుంట : ఉపాధి కూలీలకు రాష్ట్రం కేటాయించిన రూ. 2,800 కోట్లు పేపర్ కు పరిమితం కాకుండా కూలీల ఖాతాల్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) జిల్లా అధ్యక్షుడు తులసిరాజన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరాలు గడిచిన ఉపాధి కూలీల భవిష్యత్తు ఏమాత్రం మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం పల్లెల్లో నివసించే ఎస్సి, ఎస్టీ, బీసీ, వర్గాలకు జానెడు భూమి లేని పేదవారి కోసం తెచ్చిన అంశమే ఉపాధి హామీ పథకం అని, ఇప్పుడు జెసిబి యంత్రాలతో పని చేయిస్తున్నారన్నారు. ధనికులకు కట్టబెట్టడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మండల ఏపీవోలు ఉపాధి పని కల్పించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

గుండెపోటుతో అల్లప్పగుంట వార్డు సభ్యులు మురగయ్య మృతి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం అల్లప్పగుంట పంచాయతీ వార్డు సభ్యులు మురుగయ్య(59) గుండెపోటుతో బుధవారం అర్ధరాత్రి వేళ మృతిచెందారు. వివరాలు ఇలా. అల్లప్పగుంట పంచాయతీ ఏడవ వార్డు సభ్యులుగా మురగయ్య కొనసాగుతున్నారు.ఈ నేపథ్యంలో మురగయ్య బుధవారం రాత్రి యధావిధిగా భోజనం ముగించుకొని కునుకు వహించారు.అయితే అర్ధరాత్రి సమయంలో గుండెనొప్పి రావడంతో కేకలు వేశారు.ఈ క్రమంలో కుటుంబ సభ్యులు మేల్కొని మురుగయ్య పరిస్థితిని గమనించి వెంటనే సమాచారాన్ని గ్రామ సర్పంచ్ మునస్వామికి అందించారు.దీంతో వైద్య చికిత్స నిమిత్తం మురగయ్యను సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. సచివాలయ కన్వీనర్ గా కొనసాగుతున్న గుర్రప్ప తండ్రి వార్డు సభ్యులు మురగయ్య ఆకస్మికంగా గుండెపోటుతో మరణించడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

మహిళా పక్షపాతి సీఎం జగన్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట నియోజకవర్గంలోని మహిళలకు వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని సత్యసాయి కళ్యాణమండపం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా పక్షపాతి సీఎం జగన్ అని ప్రతి ఆడపడుచును మహారాణిని చేయాలని ఆలోచనతో ఈ వైయస్సార్ ఆసరా అనే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. 3646 కిలోమీటర్ల జగనన్న పాదయాత్ర చేసినప్పుడు ప్రతి ఒక్క మహిళ పడుతున్న బాధలను దృష్టిలో ఉంచుకొని మహిళలను మహారాణులను చేయాలని ఆలోచనతో నవరత్నాలను ప్రవేశపెట్టారన్నారు. అలాంటి జగనన్నను రాబోవు 2024 ఎన్నికల్లో మన పవిత్రమైన ఓట్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు వేసి మన జగనన్నను అఖండ మెజారిటీతో గెలిపించుకుని మరొక్కసారి సీఎంగా చేసుకోవాలన్నారు. ఎలక్షన్లు వస్తున్నాయి మన ప్రతిపక్ష నాయకులు మీ దగ్గరికి వచ్చి అమ్మా నన్ను ముఖ్యమంత్రిని చేయండి నేను ముఖ్యమంత్రి అయితే ఈ రుణాలు అన్నీ కూడా మాఫీ చేస్తాను అంటాడు. మీరందరూ ఆ బొల్లినాయుడు సొల్లు మాటలు నమ్మి ఎవరు కూడా మోసపోకండి అన్నారు. గతంలో కూడా ఇలాగే ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అమలుపరచకుండా చేశారన్నారు.మరి ఈ సందర్భంలో జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర చేస్తుంటే ఇడుపులపాయ నుండి మొదలుపెట్టిన పాదయాత్ర మరి ఇచ్చాపురం వరకు సాగగా జగన్మోహన్ రెడ్డికి ప్రజలు విన్నపించుకున్నారు అయ్యా మేం పొదుపులో రుణాలు తీసుకున్నాం ఈ చంద్రబాబునాయుడు మాటలు నమ్మి మోసపోయాము ఈరోజు ఆ రుణాలు వడ్డీతో కలిపి మాకు మోయలేని భారంగా ఉన్నాయి అన్నారు. కుటుంబాన్ని పోషించుకోలేక పోతున్నాం. పిల్లలను చదివించు కోలేకపోతున్నాం అని మీ ఆవేదన విన్న జగన్ మోహన్ రెడ్డి ఆ దిశగా అడుగులు వేసి మీ అందరి ఆశీర్వాదంతో మన ప్రభుత్వం వస్తే మీ రుణాలన్నీ తీర్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. ఆ హామీ ప్రకారం ముఖ్యమంత్రిగా దేశంలో ఎక్కడా లేనివిధంగా 151 స్థానాలలో విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠమేక్కారు అని ఆయన అన్నారు. ఆనాడు పేద ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ నేడు మూడవ విడతలో అక్క చెల్లెమ్మలకు ఆసరా నగదును వారి ఖాతాలోని జమ చేయడం జరిగిందని సంజీవయ్య కొనియాడారు. అనంతరం సంజీవయ్య సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో సులూరుపేట ఆర్డిఓ చంద్రముని, మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ పోలూరు పద్మ, వార్డు సభ్యులు మీజూరు రామకృష్ణారెడ్డి, పముజుల విజయలక్ష్మి, సౌజన్య రెడ్డి, మహేష్, మునస్వామి, కృష్ణ బలిజ పూసల సంఘం నాయకుడు తుపాకుల ప్రసాదు, చెంగాలమ్మ దేవస్థానం మాజీ పాలక మండల సభ్యులు గో గుల తిరుపాలు, వైసీపీ నాయకులు జెట్టి వేణు యాదవ్, అలవల సురేష్, ఫయాజ్, గోపి, మెప్మా అధ్యక్షురాలు స్వప్న మెప్మా సభ్యులు వైసీపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోర్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయండి

- ఎమ్మెల్యేకి నెర్నూరు రైతుల వినతి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో రూరల్ మండలం పాలిచర్ల నెర్నూరు గ్రామాల నుండి పలువురు రైతులు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావుని కలిశారు. పాలిచర్ల గ్రామంలోని పేద రైతులు తమ పంట పొలాల్లో బోర్లు వేసుకోవడానికి ప్రభుత్వం నుండి సహాయం అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని సమర్పించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారి డిఆర్డిఏ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, కాంట్రాక్టర్ పరమేష్ తో ఫోన్లో మాట్లాడారు. వీలైనంతవరకు పనులు ప్రారంభించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద రైతులందరికీ వ్యవసాయం నుండి మంచి రాబడులు అందించే విధంగా రైతు భరోసా కేంద్రాలలో రైతులకు సంబంధించి అన్ని విధాల చేయూత అందించే విధంగా సహాయం చేస్తున్నారని తెలిపారు. నెర్నూరు గ్రామ సర్పంచ్ తమ గ్రామంలో గిరిజనుల పంట పొలాలలో పలుచోట్ల ఎలక్ట్రికల్ పోల్స్ లేవని వాటిని ఏర్పాటుకు నిధులను ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే నిధులు నుండి సహాయం అందే విధంగా కలెక్టర్ కి లేఖ రాశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు సన్నిబోయిన మహేంద్ర యాదవ్ నెర్నూరు సర్పంచ్ చిన్నయ్య, శ్రీనివాసులు రెడ్డి, పాలిచర్ల మధు పలువురు రైతులు ఉన్నారు.

టవర్ క్లాక్ నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద నిర్మాణంలో ఉన్న టవర్ క్లాక్ పనులను గురువారం ఎమ్మెల్యే వరప్రసాద్ పరిశీలించారు. నాణ్యతగా పనులు చేయాలని వర్కర్లను ఆదేశించారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న టవర్ క్లాక్ శిథిలావస్థకు చేరుకోవడంతో గత సంవత్సరం కూల్చివేశారు. నూతన క్లాక్ నిర్మాణం ఎమ్మెల్యే వరప్రసాద్ కుమారుడు నవీన్ సొంత నిధులతో పనులు చేపట్టారు. పనులను ఎమ్మెల్యే వరప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణానికి ల్యాండ్ మార్క్ టవర్ క్లాక్ ఉన్నదని, అయితే శిథిలావస్థకు చేరుకోవడంతో తొలగించామని తెలిపారు. తన కుమారుడు సొంత నిధులతో నూతన టవర్ క్లాక్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. అతి త్వరలో పనులు పూర్తవుతాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని వారికి కృతజ్ఞతగా మా సొంత నిధులతో నిర్మాణం చేస్తున్నామన్నారు. అలాగే అపరిష్కృతంగా ఉన్న పనులన్నీ త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన నాశిన భాస్కర్ గౌడ్, తాళంకి రమణయ్య, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సాయిసత్సంగ నిలయంలో నవమి పూజలు

విశాలాంధ్ర - గూడూరు :గూడూరు పట్టణంలోని పటేల్ వీధిలో ఉన్న శ్రీసాయి సత్సంగ నిలయం విజయ దుర్గ ఉప పీఠం నందు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొనే తీర్థప్రసాదాలు స్వీకరించారు.గూడూరు పట్టణంలోని శ్రీ సాయి సత్సంగ నిలయం విజయదుర్గ ఉపపీఠంలో శ్రీరామనవమి సందర్భంగా విజయ దుర్గ అమ్మవారికి సీతారాముల వారికి విశేష అలంకరణ ఏర్పాటు చేసి అభిషేకాలు హోమాలు మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో సీతారాముల కళ్యాణం నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం పుష్పయాగం నిర్వహించారు. భక్తులు కళ్యాణ పూజ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

తిరుమలలో వైభవంగా శ్రీరామనవమి ఆస్థానం

విశాలాంధ్ర : తిరుపతి : తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం శ్రీరామనవమి వేడుక వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ మరియు అర్చన ఏకాంతంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభందములోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేద పఠనంతో శ్రీవారి ఆలయం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్న జీయర్ స్వామి, ఈవో ఏవి. ధర్మారెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో రమేష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. - హనుమంతునిపై శ్రీవేంకటాద్రిరాముని దర్శనం : శ్రీరామనవమిని పురస్కరించుకొని గురువారం సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీరాములవారు తన భక్తుడైన హనుమంతునిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీరాముడిగా భావించి, శ్రీవారి సుప్రభాతాన్ని రచించిన శ్రీ హస్తిగిరినాథన్ "కౌసల్యా సుప్రజా రామ.." అంటూ స్తుతించారు. రామాయణంలోని శ్రీరాముడే ద్వాపరయుగంలో శ్రీక ష్ణుడు, ఆ శ్రీక ష్ణుడే కలియుగంలో శ్రీనివాసుడు. కావున శ్రీవారు వేంకటరాముడు, వేంకట కృష్ణుడు, వేంకటాచలపతి ఇలా త్రివేణిసంగమయిన సేవ హనుమంత వాహనసేవ. దాస్యభక్తుల్లో హనుమంతుడు పేరెన్నికగన్నవాడు. వేదాలూ, వ్యాకరణాలూ సమస్తమూ క్షుణ్ణంగా తెలిసినవాడు. హనుమంతున్ని సేవిస్తే, రోజూ భక్తితో దర్శిస్తే, భక్తులకు బుద్ధి, బలం, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, చైతన్యం, మంచి వాక్‌శక్తి సిద్ధిస్తాయి. అందుకే హనుమంతుడు భక్తులతో " మీకు కావలసిన భౌతిక, ఆధ్యాత్మిక, ధార్మిక ఫలాలన్నీ నేనే ఇస్తా, మోక్షం మాత్రం నాస్వామి రామయ్యనే సేవించి పొందండి" అన్నాడు. కనుక హనుమంతునిపైనున్న శ్రీవారిని దర్శించడంతో ఇహమేకాక పరమమైన మోక్షంకూడా లభిస్తుంది.అనంతరం రాత్రి 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించారు.

బిజెపిని గ్రామాల్లోకి రాకుండా అడ్డుకుంటాం

విశాలాంధ్ర -వెంకటగిరి : మంగళపూరి సురేష్ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు మంగళపూరి సురేష్ మాదిగ యువసేన జిల్లా నాయకులు పల్లిపట్టి వెంకటేశ్వర్లు మాదిగ ఆధ్వర్యంలో 13రోజులు వెంకటగిరి నియోజకవర్గంలో డక్కిలి రాపూరు సైదాపురం బాలాయపల్లి మండలాలు ముగించుకొని పాదయాత్ర ఈరోజు వెంకటగిరి హెడ్ క్వార్టర్ కి చేరడం జరిగింది బైకు,కారు ర్యాలీతో పాలకేంద్రం, క్రాస్ రోడ్, కొత్త బస్టాండ్, కాసిపేట మీదుగా శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి దగ్గర ముగించడం జరిగింది. వాళ్లకి వెంకటగిరి నియోజకవర్గ అనుబంధ సంఘాల కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.మంగళపూరి సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాది ఆధ్వర్యంలో షెడ్యూల్ వర్గీకరణ జరగాలని పోరుబద్ధ జరుగుతా ఉంది. ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగలకు భవిష్యత్తు ఉంటదని లేకపోతే మాదిగలకు సంచిరిచుకునే జాతుల ఉంటారని ఆయన తెలియజేశారు. పల్లిపాటి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ అదేవిధంగా ఆరోగ్యశ్రీ వికలాంగుల పెన్షన్ ఆకలి కేకులు బియ్యం పెంచడం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును సాధించిన ఏకైక ఘనుడు మందకృష్ణ మాదిగ తెలియజేశారు. ఈ పాదయాత్రలో 70 మాదిగ పల్లెలను చైతన్యం చేస్తూ మాదిగలకు వర్గీకరణ జరిగితేనే భవిష్యత్తు ఉంటదని అది మందకృష్ణ మాదిగ నాయకత్వంలోనే జరుగుతదని తెలియజేశారు వంద రోజులను వర్గీకరణ చేస్తున్న బిజెపి మాదిగలను మోసం చేసి మాదిగలను అన్నకు దూకే ప్రయత్నం చేస్తున్న బిజెపికి రాబోయే రోజులు పుట్టగతులు ఉండమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లిపాటి రవి మాదిగ, వేణుగోపాల్ మాదిగ, సుబ్రహ్మణ్యం మాదిగ, రాజ్ కుమార్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, డక్కిలి సుధా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీ రామాయణ హరికథ సప్తాహ యజ్ఞం

- భక్తులను విశేషంగా కట్టుకున్న భాగవతారిణి శ్రీమతి జయంతి సావిత్రి హరికథా గానం

విశాలాంధ్ర -తిరుపతి : టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శ్రీరామ నవమి సందర్భంగా గురువారం నాడు ప్రముఖ హరికథా భాగవతారిణి శ్రీమతి జయంతి సావిత్రి గానం చేసిన శ్రీ రామ పట్టాభిషేకం ఘట్టంతో శ్రీ రామా యణ హరికథా సప్తాహ యజ్ఞం వైభవంగా ముగిసింది. రామాయణంలోని అన్ని ఘట్టాలను జయంతి సావిత్రి ప్రేక్షకులను ఆకట్టుకునేలా గానం చేశారు. టీటీడీలో 30సంవత్సరాలకు పైగా విధులు నిర్వహించిన శ్రీమతి సావిత్రి శుక్రవారం ఉద్యోగ విరమణ చేస్తున్నారు.ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం సాయంత్రం అన్నమాచార్య కళామందిరంలో అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మతో పాటు పలువురు అధికారులు,ఉద్యోగులు జయంతి సావిత్రిని ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో తనకు సహకరించి ప్రోత్సహించిన అధికారులు, సహ కళాకారులకు శ్రీమతి సావిత్రి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మ మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లో బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన అతి కొద్దిమంది మహిళా భాగవతారిణిలలో సావిత్రి ఒకరన్నారు .తన నైపుణ్యంతో ఈ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని చెప్పారు.ఆమె తన కెరీర్‌లో హరికథా కథక రాజ హంస, హరికథా సంగీత భారతి, హరికథా రత్న, హరికథ చూడామణి వంటి కొన్ని బిరుదులు అందుకున్నారని ఆయన అభినందించారు.

శ్రీ కోదండరామాలయంలో

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం మూలవర్లకు అభిషేకం చేశారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు ఊంజల్ మండపంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు.సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామివారి మఠం నుండి అర్చకులు నూతన వస్త్రాలను తీసుకొని విమానప్రదక్షిణగా వచ్చి స్వామివారి మూలవర్లకు, ఉత్సవర్లకు సమర్పించారు. ఆ తరువాత శ్రీరామ జన్మపురాణం, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ, అనంతరం ఉత్సవమూర్తులను వాహన మండపానికి వేంచేపు చేస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీరామచంద్రమూర్తి తన ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిష్టించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షిస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో శ్రీ మోహన్, సూపరింటెండెంట్ శ్రీ రమేష్ కుమార్, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

సురుటుపల్లి ఆలయ,మార్కెట్ కమిటీ చైర్మన్‌లకు శిరిడి సాయి ట్రస్ట్ ఘన సన్మానం

విశాలాంధ్ర- సత్యవేడు : సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సునంద పద్మనాభం తదితలకు నాగలాపురం శ్రీ శిరిడి సాయి సేవాసంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. గురువారం నాగలాపురం శ్రీ శిరిడిసాయి ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో షిరిడి సాయి సేవా సంఘం అధ్యక్షులు ఎస్టి కన్నప్ప ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు హరికృష్ణ,సెక్రటరీ దినేష్ రెడ్డి, సభ్యులు సోమ సుందరం, ఏకాంబరం,సుగుణ్రాముడు,సాయిభరత్ తదితరులు సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సునంద పద్మనాభం లకు సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు.అలాగే సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీ సభ్యులు,సీనియర్ జర్నలిస్టు రామచంద్రయ్యకు సాలువ కప్పి సాయి ట్రస్ట్ ఘనంగా సన్మానించారు.అంతకు మునుపు ఏవీఎం బాలాజీ రెడ్డి, సునంద పద్మనాభం తదితరులు షిరిడి సాయి సేవలో పాల్గొన్నారు.సాయిఆలయ పూజారి శాస్రోత్తంగా పూజలు చేయించారు.అనంతరం షిరిడి సాయిచిత్రపటాన్ని ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో సురుటుపల్లి ఆలయ సభ్యులు సురేష్, మహేష్ రెడ్డి, ఐగేసు, గుణశేఖర్ రెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు.

స్విమ్స్ న్యూరోసర్జరీ విభాగం ఆధ్వర్యంలో చెరుకూరి నరసింహారాసు మరియు సుభద్రాదేవి 8వ ఛైర్ ఒరేషన్ కార్యక్రమం విజయవంతం

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందలి న్యూరోసర్జరీ విభాగం ఆధ్వర్యంలో చెరుకూరి నరసింహం మరియు సుభద్రాదేవి 8వ ఛైర్ ఒరేషన్ కార్యక్రమాన్ని 30.03.2023వ తేది గురువారం మధ్యాహ్నం 12.00గంటలకు స్విమ్స్ శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు విజయవంతంగా నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియచేస్తున్నారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.బి.వెంగమ్మ ముఖ్యఅతిధిగా కేరళ రాష్ట్రం, తిరువనంతపురం, చిత్ర తిరునాల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజి డైరెక్టర్ డా. సంజయ్ జుహారి ,శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. శరణ్ బి సింగ్, మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ న్యూరోసర్జరీ విభాగాధిపతి డా. వి.వి.రమేష్ చంద్ర, సంయుక్తంగా జ్యోతిని వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. బి.వెంగమ్మ మాట్లాడుతూ, న్యూరోసర్జరీ విభాగంలో పేరు ప్రఖ్యాతులు గాంచి న్యూరోసర్జరీ విభాగానికి అందించిన సేవలను పరిగణలోనికి తీసుకుని డా. సంజయ్ జహారి ని ఈ కార్యక్రమానికి ఒరేటర్‌గా ఆహ్వానించడం జరిగిందని, వైద్య విద్యార్థులు, ఇటువంటి వైద్య విద్యా కార్యక్రమాలకు హాజరవ్వడం ద్వారా తమ వైద్య పరిజ్ఞానాన్ని మెరుగుపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కేరళ రాష్ట్రం, తిరువనంతపురం, చిత్ర తిరునాల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజి డైరెక్టర్ డా. సంజయ్ జహారి విచ్చేసి, బయో ఎథిక్స్ ఇన్ మెడిసిన్ (410.4414 4 11010110 అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వైద్య విద్యార్థులకు వివరించారు. స్విమ్స్ న్యూరోసర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. వి.వి. రమేష్ చంద్ర మాట్లాడుతూ, డా. సంజయ్ బిహారి న్యూరోసర్జరీ విభాగానికి ఎనలేని సేవలందించి, విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, వారుఎన్నో జాతీయ మరియు అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కేరళ రాష్ట్రం, తిరువనంతపురం, చిత్ర తిరునాల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజి డైరెక్టర్ డా. సంజయ్ జుహారి గారిని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.డా.బి.వెంగమ్మ న్యూరోసర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. వి.వి. రమేష్ చంద్ర శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.శరణ్ బి సింగ్ మరియు న్యూరో సర్జరీ వైద్యులు గోల్డ్ మెడల్‌తో సత్కరించి దుశ్శాలువ, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. శివకుమార్, డా.అలోక్‌సచన్, డా.టి.సి కళావత్, డా. వనజాక్షమ్మ, డా.గోపాల్ రెడ్డి, డా. వెంకట్, డా. చంద్రశేఖర్, డా. చంద్రశేఖర్ రెడ్డి, డా. ప్రవీణ్, డా. వెంకటేష్, డా. సాత్విక్, డా. మహేష్, న్యూరోసర్జరీ వైద్యులు,పి.జి. విద్యార్థులు, యం.బి.బి.ఎస్. విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ధ్వజారోహణంతో వైభవంగా చంద్రగిరి శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి : చంద్రగిరి శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో గురువారం ఉదయం ధ్వజారో హణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 7.45 నుండి 8.15 గంటల మధ్య మేష లగ్నంలో ధ్వజారోహణం ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మం తుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, భక్తుల రామనామస్మరణ మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కంకణభట్టార్ శ్రీనివాసభట్టార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో పార్థసారధి, సూపరిండేంట్ శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ గోపాల కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఏకశిలానగరం ముస్తాబు

- పురాతన చారిత్రక ప్రాశస్త్యం
- శాస్త్రోక్తంగా అంకురార్పణ - మార్చి 31న ధ్వజారోహణం

విశాలాంధ్ర -తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్టలోని శ్రీకోదండరామస్వామివారి ఆలయం వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ ఆలయానికి పురాతన, చారిత్రక ప్రాశస్త్యం ఉంది. ఒకే శిలపై సీతారామ లక్ష్మణ దేవతామూర్తులు ఉండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలానగరం అని కూడా అంటారు. మార్చి 31 నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు జరుగనున్న వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణజరిగింది.ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు. అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన చేశారు. సాయంత్రం 6 నుండి అర్చకుల వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశం ప్రతిష్ట, కలశపూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ చేశారు. అనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కంకణభట్టార్ శ్రీ కెహెచ్.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.మార్చి 31న ధ్వజారోహణం మార్చి 31వ తేదీ శుక్రవారం ఉదయం 8 నుండి 9 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది. సాయంత్రం 3 నుండి 5 గంటల వరకు కవి సమ్మేళనం, రాత్రి 7 నుండి 9 గంటల వరకు శేష వాహనసేవ నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్లు శ్రీ వెంకటేశయ్య, ఆర్సి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.ఆకట్టుకున్న పోతన భాగవతం కవిసమ్మేళనంశ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం వద్ద నిర్వహించిన పోతన భాగవతం కవి సమ్మేళనం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోతన సాహిత్య పీఠం కార్యదర్శి నారాయణ రెడ్డి 'రుక్మిణీ సందేశం', డా.బి.గోపాలకృష్ణ శాస్త్రి 'శ్రీరామ జననం', డా.కె.సుమన 'సీతారామ కళ్యాణం పి.శంకర్ 'భక్తరసం', వి.చిన్నయ్య 'కుచేలోపాఖ్యానం', ఎం.లోకనాథం 'శరణాగతితత్వం' అనే అంశాలపై ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి రాజగోపాల్ రావు, ప్రాజెక్టు అధికారి శ్రీమతి విజయలక్ష్మి, ఏఈఓ శ్రీ శ్రీరాములు, ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీ రామాచారి తదితరులు పాల్గొన్నారు.ఆలయ చరిత్ర పురాణాల ప్రకారం ఆలయ చరిత్ర ఇలా ఉంది. శ్రీమహావిష్ణువు త్రేతాయుగంలో శ్రీరామచంద్రునిగా అవతరించాడు. సీతాలక్ష్మణ సమేతుడై దండకారణ్యంలో సంచరిస్తుండగా సీతాదేవి దప్పిక తీర్చేందుకు భూమిలోనికి బాణం వేయగా నీరు బుగ్గ పుట్టింది. అదే ఒంటిమిట్ట రామతీర్థం అయింది. సీతాన్వేషణ కోసం జాంబవంతుడు సహకరించాడు. ఆ జాంబవంతుడు సేవించిన సీతాలక్ష్మణ సమేత శ్రీ రామచంద్రుడే ఒంటిమిట్ట గుడిలో కొలువై ఉన్నాడు.శాసనాల ప్రకారం :ఈ ఆలయాన్ని మూడు దశల్లో నిర్మించారని, 14వ శతాబ్దంలో నిర్మాణం ప్రారంభమై 17వ శతాబ్దంలో పూర్తయిందని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. ఉదయగిరిని పాలించిన కంపరాయలు ఈ ప్రాంతంలో ఒకసారి సంచరిస్తాడు. వేట మీద జీవనం సాగించే వంటడు, మిట్టడు ఇక్కడికొచ్చిన కంపరాయలకు, ఆయన పరివారానికి శ్రీరాముడు సృష్టించిన బుగ్గనీటితో దప్పిక తీరుస్తారు. వీరిరువురి కోరికపై కంపరాయలు ఆలయాన్ని నిర్మించి ఒంటిమిట్ట గ్రామాన్ని ఏర్పాటుచేస్తాడు. క్రీ.శ 1356లో బుక్కరాయలు ఈ ఆలయాన్ని ప్రారంభించాడు.ఆ తరువాత కాలంలో విజయనగరరాజులు, మట్లిరాజులు క్రమంగా గుడికి అంతరాళం, రంగమంటపం, మహాప్రాంగణం, గోపురం, రథం నిర్మించారు. ఒంటిమిట్ట చుట్టుపక్కల గ్రామాల రాబడిని ఆలయ కైంకర్యాలకు వినియోగించారు. వావిలికొలను సుబ్బారావు భిక్షాటన చేసి విరాళాలు సేకరించి ఆలయానికి పూర్వ వైభవం తెచ్చారు.రాములవారిపై సాహిత్యం ఎందరో మహాకవులు తన సాహిత్యం ద్వారా శ్రీరామచంద్రుని కరుణకు పాత్రులయ్యారు. పోతన ఇక్కడే భాగవతాన్ని అనువదించినట్టు తెలుస్తోంది. అయ్యలరాజు తిప్పయ్య ఒంటిమిట్ట రఘువీర శతకం చెప్పారు. రామభద్రుడు 'రామాభ్యుదయం' రచించారు. నల్లకాల్వ అయ్యప్ప ఒంటిమిట్ట రాముని వరం పొంది వరకవి అయ్యారు. ఉప్పు గొండూరు వేంకటకవి ఒంటిమిట్ట దశరథరామ శతకం చెప్పారు. వావిలికొలను సుబ్బారావు ఆంధ్రవాల్మీకి రామాయణాన్ని మందర వ్యాఖ్యతో రచించారు. తాళ్లపాక అన్నమయ్య రామునిపై పలు సంకీర్తనలు ఆలపించారు.

ఘనంగా విశ్వనాథం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పునుగోటి విశ్వనాథం (మురగ) జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ అన్నక్యాంటీన్ వద్ద అతను ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నతెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ, తిరుపతి పార్లమెంట్ అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ సభ్యులు, టౌన్, మండల కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, వార్డ్, గ్రామ పంచాయతీ కమిటీ, అనుబంధ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, ఎన్టీఆర్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు టిడిపి పార్టీ ఆఫీస్ లో నాయకులు స్నేహితులు కేక్ కోసి సంబరాలు నిర్వహించారు అనంతరం పార్టీ ఆఫీస్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి కురుకుండ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద 200 రోజుల పూర్తయిన సందర్భంగా విశ్వనాథం ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పులుకుల రాజేశ్వరరావు, పప్పు చంద్రమౌళి రెడ్డి, గంగాధర్ తాండవ చంద్రారెడ్డి, మోమిడి నరసింహులు, ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, తాళ్లూరు సత్యనారాయణ మంకానంద్, మల్లారం బాబు ,కౌసల్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాదేది కబ్జాకు అనర్హం

చెరలో చెరువులు - కునుకుపాటు లోరెవిన్యూ సిబ్బంది

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- పూర్వీకులు ముందు ఆలోచనతో గ్రామంలోని కొన్ని పొలాలను ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకొని పాడిపంట అభివృద్ధిలో భాగంగా నీటి వనరుల కోసం మూగజీవాలను కాపాడుకొనుటకు కొన్ని అవసరాల దృష్ట్యా గ్రామ పరిసరాల చుట్టూ కొన్ని చెరువులను గుంటలను భవిష్యత్తు కొరకు ఆనాటి పెద్దలు ఏర్పాటు చేసుకున్న గుంటలు చెరువులు కాలక్రమేన కబ్జాకు గురవుతున్న సంఘటన మండలంలోని గాజులు పెళ్లూరు గ్రామంలో గత నాలుగు రోజులుగా చోటు చేసుకుంటుంది. గాజుల పెళ్ళూరు గ్రామంలో సర్వే నెంబరు 11/12 లో కరణం వారి గుంటచెరువు సుమారు ఏ 4,86 సెంట్లు భూమిని, గ్రామంలోని పూర్వీకులు మూగజీవాల సౌకర్యం కోసం దాహర్తి కోసం ఏర్పాటు చేసుకున్న ఈ చిన్న చెరువు ఏ ఏడాదికా ఏడాది ఆక్రమణకు గురవుతూ ఉన్న రెవెన్యు అధికారులు చోద్యం చూస్తూనే ఉన్నారు, గ్రామానికి ప్రధాన రహదారి ప్రక్కన డీకేటీ పొలాలను కొంతమంది రైతులు పరిశ్రమ ఎర్పాటు భూమి ఇచ్చారు, పరిశ్రమ ఎర్పాటు చేసారు, చెరువును కొందరు ఆక్రమణదారులు ఆక్రమించుకున్నారు. ఫలితంగా చెరువు కుదించుకుని పోతుంది. పరిశ్రమ ఏర్పాటుతో మిగిలిన రైతులకు నీరు పారుదల అందించి ఈ చిన్న చెరువు నీటి కాలువలు పూడి పోయాయి దీంతో చెరువు నీరు నిల్వలేక ఎడారిలా మారిపోయింది. పరిశ్రమ వారికి దీనిపైన కన్నుబడినది.చెరువు అక్రమాలపై గ్రామస్తులు పలుమార్లు గతంలో రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు క్షేత్రస్థాయిలో వాస్తవ ఏమిటో తెలుసుకునేందుకు రెవెన్యూ అధికారులు ముఖం చాటేశారు. గాజులు పెళ్లూరు గ్రామం చుట్టూ పెద్ద చెరువు కొత్తచెరువు, చంద్రయ్య గుంట, రైతులు కొరకు గతంలో ఏర్పాటు చేసుకున్నారు ఈ చెరువులన్నీ భూమి కబ్జాకు గురై కొంతమంది వ్యవసాయ సాగు చేసుకుంటున్నారు రెవెన్యూ అధికారులు మీనవేషాలు వేస్తున్నారు, పూర్వం చెరువులు బాగుండేవి నీటి నిలువలు సామర్థ్యం కూడా అధికంగా ఉండేది ప్రస్తుతం చేరువులులో లోపల గుర్రైంది దీంతో నీటి సామర్థ్యం తగ్గింది పొలాలకు నీరు అందడం లేక మిట్ట పొలాలుగా మారిపోతున్నాయి అధికారులు పట్టించుకోకపోవడంతో పొలాలకు నీటిపారుదల సౌకర్యం కోల్పోయాయి, గ్రామస్తులు కొందరు స్వార్థపరులు ఎక్కువ పోవడంతో ఎక్కడపడితే అక్కడ గుంతలతో వారు ఆయకట్టు భూములకు సక్రమంగా నీరు అందడం లేదు, చెరువులు ఆక్రమాల కారణంగా ఆయకట్టుకు సరిగా నీరు అందడం లేదు ఆక్రమణదారులు పెరిగిపోవడంతో స్థానికంగా ఎవరు ప్రశ్నించలేకున్నారు గ్రామానికి చెందిన కొందరు చెరువును ఖ్యాన్ని చేసిన వారిలో ఉన్నారు. చెరువును ఆక్రమిస్తుంటే రెవెన్యూ మైనర్ ఇరిగేషన్ అధికారులు శోధించుతున్నారే తప్ప చెరువులు చేపట్టలేదని రైతులు మండిపడుతున్నారు, కర్ణం వారి గుంట చెరువు గత నాలుగు రోజులుగా యంత్రాలతో తవ్వకాలు చేపట్టిన రెవెన్యు యంత్రాంగం వారికి కాపలాగా ఉన్నారు, ఈ చెరువు నేటి ఆర్థిక పరిస్థితుల్లో కోట్ల రూపాయలు విలువ చేస్తుంది, సుమారు 5 ఎకరాలు భూమి నేడు ఆ స్థితిలో లేదు, సంబంధిత వీఆర్వో దగ్గరుండి పనులు చేయిస్తున్నారు, కర్ణం వారి గుంట చెరువు ఆక్రమణ విషయంలో తేలు కుట్టిన దొంగ లాగా రెవెన్యూ అధికారులు ఉండటంలో గల ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు,గాజుల పెళ్ళూరు విఆర్ఓగా ఉన్న వ్యక్తి పరిశీలించి ఉన్నతాధికారులకు వివరించడంలో విఫల మయ్యారని విమర్శలు వస్తున్నాయి. ఆక్రమణకు గురవుతున్నా ఆయన మౌనంగా ఉంటున్నారని వెల్లడించారు,రెవెన్యూ అధికారులు సమాచారం అందించిన స్పందించడం లేదని చెబుతున్నారు.ఇరిగేషన్ అధికారుల మౌనం..చెరువులకు సంబంధించిన ఇరిగేషన్ అధికారులు దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ఇరిగేషన్ ఉన్నత అధికారులు కిందిస్థాయి అధికారులకు చెరువు అక్రమణపై విచారణ చే పట్టాలని పేర్కొన్నారు. గతంలో రెవెన్యు వారు కబ్జాలపై పూర్తి పూర్తిస్థాయిలో విచారణ చేపట్ట కుండా నామమాత్రంగా విచారణ చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.కబ్జా కోరల్లో చిక్కుకున్న ఈ చెరువు చిన్నపాటి వర్షానికే నిండు కుండలా కనిపిస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.కబ్జాదారుల కోరల్లో చిక్కుకున్న ఈ చెరువులు పూర్తి స్థాయిలో పంటపొలాలకు నీరు అందించలేక పోతుందని రైతులు వాపోతున్నారు. దీనిపై జిల్లాస్థాయి ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని ప్రజలు రైతులు కోరుతున్నారు. కొంతమంది స్వార్థానికి' చెరువులు చెర'లో ఉన్నాయి" చెర లోఉన్న చెరువు"లను చెర బంధకాల నుండి విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు, రెవెన్యూ అధికారులు స్పందించకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకోవడానికి గ్రామస్తులు సిద్ధు పడుతున్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటి, రామచంద్రాపురం, డక్కిలి, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, సదుం, సోమల, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134